క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం: మండలంలోని తూర్పుతాళ్లు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం చెట్లు నరికివేత కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు నరసాపురం ఎలక్ట్రికల్ ఈఈ బళ్ల సురేష్‌కుమార్ గురువారం విలేకరులకు చెప్పారు. తూర్పుతాళ్లు, పీఎంలంక, సర్దుకొడప, వేములదీవి, బియ్యపుతిప్ప, ఎల్‌బీచర్ల గ్రామాల్లో ఉదయం 6 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంలు వరకూ విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని పేర్కొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: స్థానిక 33/11 కేవీ విద్యుత్ కేంద్రంలో మరమ్మతుల వల్ల శుక్రవారం విద్యుత్ సరఫరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ బి వీరభద్రరావు గురుఆరం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకూ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పెనుగొండ, చెరుకువాడ, మునమర్రు, జిలం చెరువు, వెంకట్రామపురం, కొఠాలపర్రు, వడలి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫర నిలిచిపోతుందని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెనుగొండ: ఆచంట మృత్యుంజయ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని బ్యాంక్ చైర్‌పర్సన్ వైట్ల శారదదేవి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్, తహసీల్దారు ఓ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో డి జగన్నాథం పాల్గొన్నారు. అలాగే ములపర్రులోని హిందూ ముస్లిం వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సొసైటీ చైర్ పర్సన్ యాండ్ర మంగాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో డైరక్టరు కొల్లాటి అబ్బులు, సంధ్య, యాండ్ర శ్రీను, కలగట్ల సాగర్, కేశరపల్లి రమేష్ పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్ తోఫా వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నరసాపురం: ఎదుట వారి కష్టాల్లో పాలు పంచుకోమని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోమని ఇస్లాం ప్రబోధిస్తుందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ బులిమస్తాన్ అన్నారు. రంజాన్ సందర్భంగా గురువారం బులిమస్తాన్ తన సొంత ఖర్చుతో పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. 600 మందికి బియ్యం, నూనె, ఇతర వంట సామగ్రి అందించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, చాగంటి సత్యనారాయణ, పప్పుల రామారావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు షేక్ యాకూబ్ బీ, పతివాడ మార్కెండేయులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా ఆసరా

- విడతల వారీగా రుణమాఫీ చేస్తున్న సర్కార్
- ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు



కొత్తోటలో డ్వాక్రా మహిళలతో సమావేశమైన ఏపీఎం సుభాషిణి

మొగల్తూరు: ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ట్లుగానే అధికారంలోకి వచ్చిన తరువాత డ్వాక్రా సంఘాల రుణ భారాన్ని తగ్గించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న చర్యలపై డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'వైఎస్సార్ ఆసరా' పేరుతో అమలు చేస్తున్న డ్వాక్రా రుణమాఫీ పథకానికి బ్రహ్మరథం పడుతున్నారు. మహిళా సాధికారితే లక్ష్యంగా ఇప్పటికే మహిళలకు అనేక పథకాలు అందిస్తూ మహిళా పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరుతెచ్చుకున్నారు. ప్రత్యేకంగా పిల్లల నుంచి పెద్ద వాళ్లదాకా వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, స్వేచ్ఛ పథకం ద్వారా కిశోరబాలికలకు న్యాప్‌కిన్స్ పంపిణీ, మహిళల భద్రత కోసం దిశ యాప్, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవన పథకాలు అందిస్తూ దేశంలో ఏరాష్ట్రంలోను లేని విదంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నరసాపురం నియోజకవర్గంలో మొదటి, రెండోవ విడతలో సుమారు రూ.77.28 కోట్లు రుణమాఫీ కాగా, మూడో విడతలో రూ.39.67 కోట్లు లబ్ధి చేకూరింది. దీంతో మూడు విడతలు కలిపి 75 శాతం రుణ మాఫీ చెల్లించారు. ఇచ్చిన మాట ప్రకారం మూడు విడతలుగా ఆసరా పథకంలో డబ్బుల తమ ఖాతాలో జమ కావడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించడమే కాక డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళలను గుర్తించి వారిని కూడా గ్రూపులో చేరేలా అధికారులు కృషి చేస్తున్నారు.

నియోజకవర్గంలో ఆసరా పంపిణీ ఇలా

మండలం	మొత్తం గ్రూపులు	మంజూరైన మొత్తం
నరసాపురం టౌన్	650	రూ.540 కోట్లు
నరసాపురం మండలం	1577	రూ.15.80 కోట్లు
మొగల్తూరు	1566	రూ 17.12కోట్లు

ప్రభుత్వ పథకాలపై అవగాహన



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నాం. అంతే కాక గ్రూపుల్లోంచి మహిళలు ఎవరైనా డ్రాప్ అయితే వారి స్థానంలో మరోకరు చేరేలా కృషి చేస్తున్నాం. కొత్తగా గ్రూపులు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని వీఓఏలకు సూచించాం.

– ఎం.సుభాషిణి, ఏపీఎం

చాలా ఆనందంగా ఉంది



ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్‌మోహన్ రెడ్డి డ్వాక్రా రుణమాఫీని అమలు చేస్తున్నారు. నేను మూడు విడతలు కలిపి రూ.18 వేలు చొప్పున రూ.54 వేలు లబ్ధి పొందాను. క్రమం తప్పకుండా రుణ మాఫీ చేయడం చాలా ఆనందంగా ఉంది.

– కుక్కల హేమలత, మొగల్తూరు

త్వరలో రైల్వే గేటు వద్ద రోడ్డు పనులు

పాలకొల్లు సెంట్రల్: అతిత్వరలో పాలకొల్లు రైల్వేగేటు వద్ద రోడ్డు మరమ్మతు పనులు ప్రారంబించనున్నట్లు డివిజినల్ రైల్వే యూజర్స్ కన్సల్‌టేటివ్ కమిటీ (డీఆర్‌యూసీసీ) సభ్యులు జక్కంపూడి కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని రైల్వే గేటు వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు పనులు, గోరింటాడ గేటు వద్ద అప్రోచ్ పనులను రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఏ జాన్ విజయ్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, బిజేపి నాయకులు కొల్లి కొండప్రసాద్, కొణిజేటి గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం

నరసాపురం: ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం కోసం మాదిగలు కలిసికట్టుగా పోరాడాలని ఎమ్మార్పీఎస్ ఏపీ స్టేట్ వ్యవస్థాపకుడు ఉసురుపాటి బ్రహ్మయ్యమాదిగ పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రహ్మయ్యమాదిగ మాట్లాడుతూ గత 28 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేస్తుందని చెప్పారు. సమావేశంలో ముసూడి రత్నం మాదిగ, పులివెల చంటి, బాలం ప్రతాప్, ఉల్లంపర్తి బులినర్సు, యార్లగడ్డ రవి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్దపీట

మంత్రి జోగి రమేష్



సగంచెరువులో నిర్మించిన వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి జోగి రమేష్, చిత్రంలో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. పాలకొల్లు మండలం సగంచెరువులో ప్లానింగ్ నిధులు రూ.10 కోట్లతో నిర్మించిన వంతెనను గురువారం సాయంత్రం మంత్రి రమేష్ ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వాల కాలంలో జరగని అభివృద్ధి సీఎం జగన్ అమలు చేశారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్‌కి పూలపల్లిలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు స్వాగతం పలికారు. పూలపల్లి వైఎస్సార్ జంక్షన్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, జెడ్పీచైర్మన్ కవురు శ్రీనివాస్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, సర్పంచ్ కడలి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం జగనన్న పాలన

యలమంచిలి: మన భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉండగా మరే రాష్ట్రంలోను లేనన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ చెప్పారు. కలగంపూడి గ్రామంలో సుమారు రూ.కోటితో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లను నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్‌లతో కలసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు, జగనన్న ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజలంతా గమనించాలని కోరారు. ముందుగా జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో చేసిన అభివృద్ధిని వివరించి, జగనన్న కాలనీల్లో అంతర్గత రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా మంత్రి జోగి రమేష్ ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరుచేస్తానని చెప్పారు. నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ పాలనను సరళతరం చేసి ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి చిన్న అవసరాన్ని గ్రామంలోనే పరిష్కరించుకునే విన్నూత అవకాశాన్ని కల్పించిన ఘనత జగనన్న ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాతూరి విష్ణుప్రియ, ఎంపీపీ రావూరి వెంకటరమణ, ఎంపీటీసీ వినుకొండ ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు పార్టీ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, ఓదూరి భాస్కరరావు, ఇలపకుర్తి నరసింహారావు (పండు), ఉచ్చుల స్టాలిన్ వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, పాలకొల్లు జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం



ఆచంట వేమవరంలో అగ్నిప్రమాద సంఘటన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఆచంట వేమవరంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధితులకు అండగా ఉంటామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు కుటుంబాలు వారు నిరాశ్రయులయారు. దీంతో గురువారం మాజీమంత్రి, శ్రీరంగనాథరాజు వారిని పరామర్శించి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కంశెట్టి చంటి, వీవర్స్ కార్పొరేషన్ డైరక్టర్ అందే నాగ బసవన్న, ఉపసర్పంచ్ కొండేటి సురేష్ బాబు, వీరా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మందాలమ్మ ఆలయ ముఖ ద్వారం ప్రారంభం

వడలి గ్రామ దేవత మందాలమ్మ ఆలయంలో నూతనంగా నిర్మించిన ఆర్చిని గురువారం మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభించారు. అనంతరం మందాలమ్మ జాతర మహోత్సవాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్డి గణేష్‌రావు, చిటికెన లక్ష్మీ బాబీ, శిల్పి వీరవాసరపు సూరిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు దంపనబోయిన బాబూరావు, కాసాని పెద్దిరాజు, బందారు దుర్గా ప్రసాద్, గుర్రం బాబ్జీ, మద్దు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గరగాలమ్మ డ్రెయిన్ ప్రక్షాళన పనులు పరిశీలన

సిద్ధాంతంలో గరగాలమ్మ డ్రెయిన్ ప్రక్షాళన పనులను గురువారం మాజీ మంత్రి, చెరుకువాడ శ్రీరంగనాథరాజు గురువారం పరిశీలించారు. గడపగడపకూ మన ప్రభుత్వం ప్రజల విన్నపం మేరకు ప్రక్షాళన పనులు సత్వరం ప్రారంభించారు. త్వరగా ప్రక్షాళన పనులు పూర్తి చేయాలని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ఆదేశించారు. ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు, కంకిపాటి డేవిడ్, కుడిపూడి రామకృష్ణ పాల్గొన్నారు.

క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సిమెంట్

పెనుగొండ: పోడూరు మండలం గుమ్ములూరు పెదపేటలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 1400 బస్తాల సిమెంట్‌ను సొంత ఖర్చులతో అందించిన మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు సంఘ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు కార్యాలయంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనరు పిల్లి నాగన్న,సంఘ పెద్దలు, పార్టీ నాయకులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మండల జేసీఎస్ కన్వీనరు పైడి ఏసుబాబు, సచివాలయ కన్వీనర్లు పోతాబత్తుల కృష్ణ, నేలపూడి సురేష్‌లు పాల్గొన్నారు.

ముస్లింలకు అత్యధిక ప్రాధాన్యత

పెనుమంట్ర: జగనన్న ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు.గురువారం సాయంత్రం పెనుమంట్ర మండలం మార్టేరులో ముస్లిం ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. మార్టేరులో ముస్లింలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇచ్చామని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాలపర్తిరాముడెడ్డి(రాజా) ఇఫ్తార్‌విందుమీద గ్రామ ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు రంజాన్‌తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, సర్పంచ్ మట్టా కుమారి, వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్' జోరు



కొడమంచిలిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



కేపీ పాలెం నార్త్‌లో లబ్ధిదారుడి ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ



తాతాజీ జగన్‌మోహన్ రెడ్డి స్టిక్కర్‌ను చూపించడంతో ఆనందరంగా కళ్లకు అద్దుకుంటున్న వృద్ధురాలు

పెనుగొండ: జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విశేష ఆదరణ లభిస్తుందని, ప్రజలు అందరూ సీఎం జగన్‌కు అండగా నిలుస్తున్నారని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. గురువారం జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆచంట మండలంలో కొడమంచిలిలో ఉత్సాహంగా నిర్వహించారు. కొడమంచిలితో పాటు వల్లూరు, పెనుమంచిలి, శేషమ్మ చెరువు, ఆచంటల్లోనూ నిర్వహించారు. పెనుగొండ మండలం పెనుగొండ, సోమరాజు చెరువు, దేవ, వెంకట్రామపురం, రామన్నపాలెం, ములపర్రు, సిద్ధాంతం, నడిపూడి, చినమల్లంల్లోనూ నిర్వహించారు.

మొగల్తూరులో..

0 మండలంలో జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కేపీ పాలెం నార్త్ గ్రామంలో సర్పంచ్ కడలి సోంబాబు, ఎంపీటీసీ సభ్యుడు డీవీవీ సత్యనారాయణ గ్రామంలో పర్యటించి లబ్ధిదారులకు బ్రోచర్‌లు అందిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి ప్రజాప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారుల స్పందనను నమోదు చేసుకున్నారు.

నా మనవడు జగన్‌కు ఆశీస్సులు

పాలకొల్లు సెంట్రల్: జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వరిదనం గ్రామంలో గురువారం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ పర్యటించారు. గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ తిరిగిన తాతాజీ కరపత్రాలను అందిస్తూ, జగనన్న స్టిక్కర్లను అంటించి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. తాతాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోటో ఉన్న స్టిక్కర్లను చూపించగా కొందరు వృద్ధులు దండం పెట్టుకోగా కొందరు వృద్ధులు కళ్లకు అద్దుకున్నారు. ఏమిటని ప్రశ్నించగా గతంలో పింఛన్ల కోసం ఉదయం నుండి పడిగాపులు కాసేవారిమని మాలాంటి వారి కష్టాలను గుర్తించిన జగన్ బాబు వచ్చాగా తెల్లవారుజామునే నేరుగా మా ఇంటికి పంపిస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో వర్ధనపు మోహనరావు, చీర్ల ధర్మరాజు, మాదిరెడ్డి నాగు, కవురు శ్రీనివాసు, పెచ్చెట్టి ఏడుకొండలు, కవురు హనుమంతు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: తాము చదువుకునే రోజుల్లో చదువుతోపాటు సమాజంలో ఎలా ఉండాలి ఎలా సేవలందించాలి? అనే అంశాలపైనా అవగాహన కల్పించేవారని మునిసిపల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి తెలిపారు. గురువారం స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ చదువుతోపాటు సమాజాభివృద్ధికి ఎలా ఉపయోగపడాలనే అంశాలపైనా విద్యార్థులు అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వై.వి జానకిరామ్ పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: గత వారం రోజులుగా సాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు ముగిశాయి. గురువారం పట్టణంలోని అగ్నిమాపకశాఖ కేంద్రం వద్ద ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు నరసాపురం అగ్నిమాపకశాఖ అధికారి పి.రామ్మూర్తి అధ్యక్షత వహించారు. వేసవిలో ప్రతీ ఒక్కరూ అగ్నిప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని దంపతులు హాజరయ్యారు. అప్రమత్తత, జాగ్రత్తలతో అగ్నిప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.

నేడు దొడ్డిపట్లలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ పర్యటన

యలమంచిలి: దొడ్డిపట్ల గ్రామంలో శుక్రవారం జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం, 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్'కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ వస్తున్నారని వారు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

నరసాపురం: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం వైఎన్ కళాశాలలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సైంటిస్ట్ రంగినీడి సుబ్బారావు, స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సాయికిరణ్మయి, వైఎన్ కళాశాల హెచ్ఆర్‌డీ సెంటర్ కన్వీనర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్ తదితరులు విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ముందుగా విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటికి తగ్గట్టుగా ఇంటర్మీడియట్‌లో కోర్సుల ఎంపిక చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండీ జాన్, పి.వాసు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

పెనుగొండ: మండలంలోని పెనుమంచిలిలో పంచాయతీ ఆధ్వర్యంలో వేసవి దాహార్తిని తీర్చేందుకు గురువారం చలివేంద్రాన్ని సర్పంచ్ గణేషుల శేషువేణి ప్రారంభించారు. వేసవి పూర్తయ్యే వరకూ చలివేంద్రాన్ని నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.





